# తస్మాత్ జాగ్రత్త

. ఒరేయ్ సూరీ తొందరగా వచ్చేయిరా! మనము ఈ రోజు తిరుపతికి పోవాలిరా! తిరుపతిలో ఏదో షాపు కొత్తగా పెట్టారురా! దాంట్లో చాలా తక్కువ ధరకి సామాన్లు ఇస్తున్నారురా! మనము కూడా పోయి ఆ వింత ఏందో కనుక్కొని వద్దాం పొలముకాడికి పోయి తొందరగా వచ్చేయిరా! అంది సూరీడి తల్లి లక్ష్మమ్మ.

అట్టానే తొందరగా వత్తాను. కాని నీవు కూడబెట్టిన డబ్బు, పక్కింటోళ్ళు మనకాడ దాచుకున్న డబ్బు ఇనేమి తీసుకొని రాకే! నీవు చెప్పిన సంగతి నేను కూడా విన్నా. దాంట్లో ఏందో మోసముందే! మనకెందుకో ఆ పోరంబోకు సొత్తు. మనం కష్టబడిన డబ్బు మనకే దక్కడం లేదు. అట్టాంటిది ఊళ్ళోళ్ళ డబ్బు కెందుకే మనము ఆశపడ్డము. ఎట్టా నాకు తిరుపతిలో పని ఉందాది. కాబట్టే నిన్ను కూడా తిరుపతికి పిల్చకపోతాను. కానీ నీవు ఆ మాయదారి అంగడిలో ఏమీ కొనమాకే.

పర్లేరా నీవు తొందరగా పొలంకాడికి పోయిరా పోరా! ఎండెక్కి పోతూంది. ముందే ఎండాకాలం తొందరగా వచ్చేయి.

ఇంతలో ఎదురింటి ఎంకి ఇంట్లోంచి బయటికి వచ్చి ఆ మీరు కూడా తిరుపతిలో ఆ అంగడికి పోతున్నట్టుండారే! రోజూ మా పెనిమిటి ఎరన తాగొచ్చి నన్ను డబ్బుకోసం కుక్కను బాదేసినట్టు బాదేస్తావుంటే నాని బాధ పడలేక నాను కూలిచేసి పోగేసినదంతా ఎత్తుకపోయి ఆ అంగట్లో టీలు సామాన్లకని కట్టొచ్చా చిన్నమ్మా! ఆ అంగట్లో ఏమేమో సామాన్లుంటాయి. ఆ అంగడి మనలాంటి పేదోళ్ళ కోసరమే గవర్నమెంటోళ్ళు తెరిపిచ్చిం ద్రట. ఆ అంగడికి జడ్జికాన్నుంచి స్పెషల్‌గా అనుమతి తెచ్చుకొన్నారంట. వాళ్ళు కాళహస్తిలో వుండే అంగడిలాంటి మోసపు నాయాళ్ళు కారంట చిన్నమ్మా. వాళ్ళమీద పోలీసోళ్ళకు అనుమాన మొచ్చి టేషన్‌కు తీసకపోయిండ్రట. అక్కడ వాళ్ళ ఫోటోలు తీసుకొని వాళ్ళ పేరు మీద యాభై వేలుకు బ్యాంకిలో డబ్బు జమ చేయిచ్చిండ్రంట. మనూరి ఆసామి కొడుకు కొండయ్య తిరుపతిలో లాయరుగా వుండాడు గదా! ఆయన సమక్షంలోనే ఇదంతా జరిగిందంట. ఇంక వాళ్ళు మనల్ని మోసము చేసి యాడికి పోలేరు చిన్నమ్మా. అందుకని నా మాయదారి మొగుడి బాధ పడలేక డబ్బు తీసుకుపోయి టీల్ సామాన్లకు కట్టేసి వచ్చా ఇంక ఇరవై ఐదు రోజులకు రమ్మన్నారు. అప్పుడు పోతే నాను కట్టిన యాభై రూపాయలకు రెండొందల రూపాయల విలువ చేసే టీలు సామాన్లు ఇత్తారంట చిన్నమ్మా. నాను డబ్బు కట్టి అపుడే పదిరోజులు అయిపోనాది. ఇంక నాకు టీలు సామాన్లు వచ్చేసినట్టే అనుకో.

ఎట్టా నీవు కూడా ఈ యేల తిరుపతికి పోతూండావు కదా! మీ సూరీగానికి తెలవకుంటే నీకాడుండే డబ్బు తీసకపో. సూరీగాడ్ని కూడా ఆ అంగట్లోకి నీతోపాటు పిల్చకపో చిన్నమ్మా! ఆ అంగట్లోకి పోతే నీవు వద్దన్నా వాడు డబ్బు కట్టేస్తాడే. ఆ అంగట్లో అదేందో మాయమంత్ర ముందారంట. అందుకే ఆడికి పోయినోళ్ళు ఏదో ఒకటి కట్టకుండా వెనక్కు రారంట. అదో అపుడే మీ సూరీడు వస్తాండాడు. నాకు ఇంట్లో పనుండాది. నేను పోయొస్తా చిన్నమ్మా. ఆ ఇంకొక మాట చిన్నమ్మా. నీవు ఏమీ భయపడమాకు. మనము కష్టబడి సంపాదించిన డబ్బు యాడికి పోదులే చిన్నమ్మా. నేను కూడా ఆ ధైర్యంతోనే డబ్బు కట్టా. ఇంక నేనెళ్ళొత్తా చిన్నమ్మా.

ఒరే సూరీ! ఆ ఎంకి చెప్పిన మాట విన్నావురా! ఎంకి కూడా టీలు సామాన్లకు కట్టి పదిదినాలు అయిపోయిందటరా. ఇంక దానికి టీలుసామాన్లు వచ్చేసినట్టేనంటా. మనము ఎట్టా, తిరపతికి పోతాండాము కద్యా, ఊరికే ఆ అంగడికి పోయి సూసొత్తాముర!

అట్టానే లేవే. తొరగా తెమలవె. బస్సొచ్చే వేలయ్యిందే అన్నాడు సూరీడు.

★ ★ ★

ఒరేయి సూరీ ముందు ఆ అంగడికాడికి పోదాంపదరా! పర్లేనే ఆడ ఊరికే చూసేదే కదా! తొందరగా పని అన్నా అయిపోతాది తర్వాత బజారుపని నిదానంగా చూసుకోవచ్చు.

పదరా లోపలికి ఈ అంగడిలో వుండే సామాన్లు నీవు కూడా చూడరా! పర్లేనే ఇంతదూరం వచ్చి ఆ వింతేదో నాను చూడకుండా వుంటే ఎట్టానే. పదవే లోపలికి.

సూరీ ఈ రేడియో చూడు వందరూపాయలే నంటరా! అబ్బ ఎంత చనక. ఈ టీల్ పాత్రలు చూడు బాగున్నాయి కదరా! ఏమిరా సూరీ పలకవు. అట్టా ఆలోచిస్తానేమిరా.

అబ్బే ఏమీలేదే. మనము కూడా దేనికన్నా డబ్బు కట్టేస్తే బాగుంటుందేమో కదనె.

నాకు అట్టానే అనిపిస్తూందిరా. కాని ఒక వేళ డబ్బుపోతే ఎట్టారా అంది లక్ష్మమ్మ.

పోతే పోనీలేవే. ఆ కొండమీదుండే ఎంకన్న హుండీలో వేశామనికొందామే. కట్టేస్తామే ఏమయితే అది అయ్యిందనుకొందాము ఆ రేడియోకు, టీలుసామాన్లకు, ఇంక ఆ టి.వి.కి కడ్దామే. అది కాదురా సూరీ ఇన్నిటికి కట్టాలంటే అంత డబ్బు ఎక్కడ్నుంచి తెస్తావురా!

ఆ ఏమీలేదే. పంపుసెట్టు కొందామని డబ్బు తెస్తినికదా! ఆ డబ్బు యాటికి కడితే సరిపోతాది కదా అన్నాడు సూరీడు.

సూరీ పంపుసెట్టు కూడా వుండేమో అదు

నీలాధూరి శ్రీకాంత్

గురా అంది లక్ష్మమ్మ. సర్లేవే నీ ఛాదస్తం అట్టాంటివి ఈడ వుండవేమో కదటే.

ఎన్నాప్పా ఎన్నా వేణుం అన్నాడు షాపు యజమాని. ఆ ఏమీలేదు పంపుసెట్టు వుందా అన్నాడు సూరీడు.

పంపుసెట్టు కావాలా మీరు డబ్బు కట్టండి. పంపుసెట్టు ఇంక ఇరవై ఐదు రోజులు అయిపోయిన తర్వాత రండి మేమో మీకిచ్చిన రసీదు చూపిస్తే మీకు వెంటనే పంపుసెట్టు ఇస్తాము. ఆ పంపుసెట్టు ధర ఎక్కువేమీకాదు. రెండువందల రూపాయలే. పంపుసెట్టులో వుండే మోటారు కొత్తమోటారు. ఈ షాపు తెరచ్చింది మీలాటి వారికోసమేనండి.

ఎన్నాప్పా ఇంకా ఆలోచిస్తాండారా డబ్బు కట్టండి సార్ ఇందులో మోసము లేదు దగా లేదు ఇంకా మీరు కావాలంటే అపుడప్పుడు వచ్చి చూసుకొని పొండి. మాకేమీ అభ్యంతరము లేదు.

అంత నమ్మకంగా ఆ మనిషి చెప్తాంటే ఇంకా ఆలోచిస్తావేంటిరా. ఆ కట్టేదేదో తొరగా కడ్తే తర్వాత మనం ఇంటికి పోవచ్చు కదరా.

సర్లేవే పంపుసెట్టుకు కడ్తే మిగతావాటికి డబ్బు ఎలాగే.

అది కాదురా. మన పక్కింటోళ్ళు దాచుకొన్న డబ్బువుందికదా. అది నాను కూడబెట్టిన డబ్బు అంతా తెచ్చానురా. ఆ డబ్బు మిగతావాటికి కట్టేస్తే సరిపోతుంది కదా.

అదికాదే అమ్మా అంతా ఇక్కడ కట్టేస్తే వాళ్ళు ఎల్లిపోతే ఇదేదో కొండమీద విలువుదోపిడి లాగుంటుందేమో కదటే.

పోరా నీకన్నీ అనుమానాలే. ఎంకి చెప్పలేదూ! పోలీసోళ్ళు వీళ్ళమీద కాపుకాసివుంటారట. వీళ్ళు ఎళ్ళిపోకుండా పోలీసోళ్ళు గస్తీకూడా తిరుగుతూండారంట. కాబట్టి నేను తెచ్చిన డబ్బు నీవు తెచ్చిన డబ్బు కట్టేసి ఇంటికి పోదాము పదరా!

సర్లేవే నీ ఇష్టం.

★ ★ ★

ఏం చిన్నమ్మా ఏమాత్రం డబ్బు కట్టేసి వచ్చింద్రు. ఏమీలేదే ఎంకి మావాడు పంపుసెట్టుకు టి.వి.కి నాను రేడియోకి, టేలుసామాన్లకు కట్టాము. ఇంక ఇరవై ఐదు రోజుల తర్వాత రమ్మన్నాడు. నాకేమో డబ్బు కట్టినప్పటి నుంచి భయంగా వుందే. ఆ అరవవాయాళ్ళు ఎల్లిపోతే మా సూరీడు నన్ను కొడ్తాడేమోనే ఎట్లానే ఎంకి ఏంచేసేది.

ఛా చిన్నమ్మా నీకెందుకు భయం. డబ్బుకట్టిన రోజు మాత్రమేలే ఆ భయం వుండేది. మరుసటి రోజు మామూలుగా వుంటావు. నాను కూడా డబ్బు కట్టిన రోజు అట్టానే భయపడినాను. ఇంకెన్నిరోజులు ఇట్టా సూత్తా వుంటేనే ఇరవై అయిదురోజులు అయిపోతాయి సూడు.

★ ★ ★

అమ్మా ఈ లోపల నాను అట్టా తిరపతికి వెళ్ళొత్తానే. ఇంటికాడ జాగ్రత్తగా వుండు.

ఎందుకురా తిరుపతికి నిన్ననేకదరా వెళ్ళొస్తివి మళ్ళా ఈ లోపల ఏమి పని బడిందిరా. తిరపతికి పోతే జేబులో ఒక్కపైసా కూడా మిగల్దు కదరా. తిరుపతి అంటే 'తి రూపాయితి' అని తెలీదురా రోజు తిరపతికి పోయి నీవు ఏమి సేత్తున్నావురా రోజు పొద్దునంగా తిరపతికి పోయి చీకటి పన్నాక గాని రావు. నీ నిర్వాకం సూత్తుంటే నాకేదో అనుమానమేత్తుందిరా.

అదికాదే అమ్మా. మనం డబ్బుకట్టిన ఆ
దోళ్ళు చాలా మోసగాళ్ళంట వాళ్ళు పోలీసో
కళ్ళుగప్పి పోవాలని సూత్తాండారంట. వా
ఎళ్ళేటపుడు ఆ అంగడి అట్టానే వాది
ఎళ్ళిపోతారంట అందుకని.

ఆ జెప్పురా అందుకని.

అందుకని నేను ఆ అంగడి కాడ కాపు
కూర్చొంటున్నానే పొద్దుటినుంచి రాత్రిదాకా అం
కేనే నేను ఆ అంగటిముందు కుక్క కాపుచేస్తే



అక్కడ వాలాగే చావామంది కాపుకాస్తుండారే.

ఒరేయ్ నీ చాధస్తం కూల. ఇక్కడ మడికి నీళ్ళు పెట్టేవాళ్ళు లేక వరి ఎండిపోతూంటే నీవు ఆ అంగడి ముందు కూర్చొని కబుర్లు చెప్తూండావు అన్నమ్మాట.

ఎప్పాప్పా మేము హోటలుకు వెళ్ళి పాపాటు చేసుకొని వస్తాము. అంతదాకా షాపు చూస్తాం డండి అని వెళ్ళిపోయాడు షాపు యజమాని ఒకరోజు మధ్యాహ్నం.

ఏం బాబు 4 గంటలు అయినా కూడా ఇంకా ఈ అరవవాయాలు రాడేంటి అన్నాడు సూరీదు ప్రక్కమండే ఆయనతో.

ఇంతలో ఆ గుంపులో చైతన్యం వచ్చింది. సూరీదుకు ఏమీ అర్థం కావడం లేదు. కొందరు షాపులోనికి చొరబడి అందిన వస్తువులు అందినట్లు ఎత్తుకొని పోతున్నారు. ఇంతలో సూరీదు తేరుకొని షాపులోనికి ప్రయత్నం చేసాడు. వెలుపలికి వచ్చే వాళ్ళ తాకిడికి నిలువలేక పోయాడు. సూరీదు ఎలాగైతేనేం సూరీదు లోపలికెళ్ళాడు. చుట్టూ కలయచూసాడు. ఒకడు ఆ షాపులో వుండే మంచం మీద కాలు సోఫాలో తల, రెండు కుర్చీలమీద చేతులు పెట్టి ఇవ్వన్నీ నావి. ఎవరయినా తాకుతే చంపేస్తాను జాగ్రత్త! అన్ని అరుస్తున్నాడు. సూరీదుకు ఏం చేయాలో తోచడం లేదు. వెంటనే సూరీదు దృష్టి ఒక మూలగా వున్న రెండుసైకిళ్ళ మీద పడింది. వెంటనే వాటివైపు పరుగెత్తి రెండుచేతులతో సైకిళ్ళను పట్టుకొని ఈ సైకిళ్ళు నావి వీటిని తాకితే చంపేస్తా అని గట్టిగా అరుస్తున్నాడు. సూరీడి దృష్టి ఇంకా దేనికోసమో వెతుకుతూ వున్నాయి. ఇంతలో సూరీదు దగ్గరికి ఇద్దరు వ్యక్తులు వచ్చి 'ఏమిరా! వళ్ళు ఎలా వుంది! ఈ సైకిళ్ళు మావి. మేము యమహాకు డబ్బుకట్టాము. దాని బదులు ఇదో ఈ సైకిళ్ళను నీకన్నా ముందే మేము చూసి అదో ఆ త్రాడుతో ఈ రెండు సైకిళ్ళను కట్టేసి వాటిమీద మా పేరు రాసిపెట్టాము. చూడు బుజ్జీ! ఈ సైకిళ్ళు ఇంకా అదో అక్కడ కనిపిస్తున్న రూములో వుండే వస్తువులన్నీ మావే. ఇంక విశ్రాంతిగా తమరు ఇంటికి దయచేయి నాయనా! అన్నారు ఆ ఇద్దరు.


సూరీడికి ఏంచేయాలో దిక్కుతోచక ఖాళీ చేతులతో ఇల్లు చేరాడు.

ఏమిరా సూరి ఈ ఏల ఇంత తొందరగా వచ్చేసిందావు. ఏందిరా అట్టా పిచ్చి చూపులో సూత్తాండావు. నీకేమయిందిరా. ఈ ఏల

ఏమీలేదే ఈ ఏల ఆ అరవవాయాళ్ళు అంగడి వొదిలేసి ఎల్లిపోయంద్రే. వావాడనే వుండానే. కానీ నాకేమీ దొరకలేదే అన్నాడు నేటోచూస్తూ.


అంతే లక్ష్మమ్మ ఏడుపు విని ఎదురింటి ఎంకి వచ్చి విషయమేమిటో తెలుసుకొని తనుకూడా ఏడుపు మొదలెట్టింది. ●

## పోయాయి



మోహన్, ప్రసాద్‌లకు ఒకే కంపెనీలో ఉద్యోగం! పైగా ప్రాణ స్నేహితులు కూడా! ఓ రోజు ఇద్దరు కలిసి చిన్న మందు పార్టీ చేసుకుందామనుకున్నారు. అనుకోవడమే తడవుగా ఆరోజు అందిన నెల జీతంతో ఇద్దరూ కలిసి 'బార్'కెళ్ళారు. పీకలదాకా తాగి తూలుతూ బయటకొచ్చారు. జనసంచారం ఎక్కువగా లేదు. అంతా కటిక చీకటిగా ఉంది. అంత చీకట్లోనూ, దగదగ మెరిసిపోతూ ఇద్దరమ్మాయిలు కనిపించారు వీళ్ళకి! అమ్మాయిలను చూడగానే ఇద్దరికి 110 డిగ్రీల టెంపరేచర్ పెరిగిపోయింది. చుక్కేసుకున్నపుడు ప్రక్కన అందమైన చుక్కుంటే ఇంకా 'మజా' ఉంటుందని ఊహించారిద్దరు. కోరిక ఆపుకోలేక వాళ్ళ దగ్గరకు వెళ్ళి, 'వస్తారా!' అని అడిగారిద్దరు. వీళ్ళ మొహాలు క్రింది నుంచి పై వరకూ ఓసారి తేరిపారచూసి, సరే! పదండి! అన్నారు వాళ్ళు. ఆనందంతో తొట్టుకోలేకుంటూ ఆ అమ్మాయిల వెంట నడుస్తున్నారిద్దరు. కొద్ది దూరం నడిచాక వీరిద్దరిని ఓ ఇంట్లోకి తీసుకుపోయారామ్మాయిలు! మరుక్షణం జరగబోయేదేమిటో మీరూహించే ఉంటారు. మరునటి తెల్లవారి జామున ప్యాంటూ, షర్టులు లేకుండా నగ్నంగా రోడ్డు మీద పడున్నారిద్దరు. కొద్ది సేపటికి సూర్యకిరణాలు ఒంటిమీద పడి చురుక్కుమనేసరికి, లేచి చూస్తే చుట్టూ జనం మూగి ఉన్నారు. అప్పుడు అర్థమైంది వారికి! డబ్బు కాజేసి రోడ్డు మీద పడేసింది కాక బట్టలు కూడా కాజేసారని తెలుసుకొని సిగ్గుతో ఇళ్ళకు దౌడు తీసారు మోహన్, ప్రసాద్‌లు!

— డి. రవిలలిత



## సీట్‌గా నటిస్తాను!

'హన్నా'లో నటించిన [illegible] ఇటీవల సినిమాలోకి వచ్చిన [illegible] కూతురు ప్రతిభ కూడా— సీట్‌గా నటిస్తాను [illegible] వెయ్యను కాక వెయ్యను అంటోంది. ఇప్పుడొస్తున్న కథానాయికల్లో 'సీట్' అనే మాట లేకుంటే 'ప్రతిభ' అన మాట ఎన్నాళ్ళు [illegible] చూడాలి మరి!

